క్లుప్తంగా

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా ఉపేందర్



నెల్లికుదురు: బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన ఇస్సంపల్లి ఉపేందర్‌ను నియమిస్తు పార్టీ ఉత్తర్వులను జారీ చేసింది.

జిల్లా ఇన్‌చార్జ్‌గా దార ప్రసాదరావు



గూడూరు: బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్‌గా మండలంలోని మట్రిమిట్టకు చెందిన దార ప్రసాదరావును నియమిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హైమాస్ట్ లైటింగ్ ప్రారంభం



మహబూబాబాద్ రూరల్: మండలంలోని మల్యాల గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుంచి స్థానిక మదీన మసీదు వద్ద హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయగా జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ పాషా, సర్పంచ్ ఆవుల కుమారివెంకన్న, ఎంపీటీసీ బద్రిచంద్రు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గుండోజు మోహనచారి, షేక్ మహబూబ్ అలీ, అమీర్, హుస్సేన్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు..

కురవి: సీరోలు మండలం కాంపల్లి శివారు బీల్యానాయక్ తండా గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.15లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆత్మ చైర్మన్ తోటలాలయ్య శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కొత్తూరు(సీ) సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు జాంలానాయక్, చంద్రయ్య, నాయకులు రవినాయక్, రమేష్, శ్రీను నాయక్, రెడ్డి, బావ్‌సింగ్, నరేష్ పాల్గొన్నారు.

ప్రచార కమిటీ కన్వీనర్‌గా అశోక్ గౌడ్

నెల్లికుదురు: మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రచార కన్వీనర్‌గా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బైరు అశోక్ గౌడ్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవంగర: అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అవుతాపురం హెచ్‌ఎం చిరంజీవి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను వేసిన తాళాలను తొలగించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కేంద్రాలకు వేసిన తాళాలను తొలగించినట్లు చెప్పారు.

పర్యావరణాన్ని కాపాడాలి

గూడూరు: ప్రతీ ఒక్కరు తమ జ్ఞాపకంగా మొక్కలు పెంచి పర్యావరణాన్ని రక్షించాలని శాస్త్రవేత్త సాయిభాస్కర్‌రెడ్డి, హెచ్‌ఎం స్వరూప అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో శుక్రవారం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ (సీజీఆర్) ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీజీఆర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ నగేష్, ఉపాధ్యాయులు ఉమారాణి, జయశ్రీ, సంధ్యారాణి, భారతి, రాజ్యలక్ష్మి, యాకూబ్ పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్లు ఇవ్వాలి

మరిపెడ: అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపెల్లి రవి డిమాండ్‌చేశారు. మరిపెడలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం కింద అర్హులైన పేదలకు ఇంటికి రూ.10లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. ఈనెల 17న విద్రోహ దినంగా గ్రామగ్రామాన జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తొర్రూర్ డివిజన్ కార్యదర్శి వీరన్న, శ్రీరాం పుల్లయ్య, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' వర్తింపజేయాలి



బయ్యారం: ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరులకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్ సీఎం కేసీఆర్‌కు చేసిన విజ్ఞప్తిపై సానుకూల స్పందన వచ్చింది. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను ఎంపీ కవిత, ఎమ్మెల్యే హరిప్రియ కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 2వేల మంది గిరిజనేతరులకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని సీఎంను కోరగా.. కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాగా ఏజెన్సీలోని గిరిజనేతరులకు గృహలక్ష్మి పథకం అమలయ్యేలా కృషి చేసిన సీఎం కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్యే, ఎంపీలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేష్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం

పెద్దవంగర: విద్య, వైద్యానికి సీఎం కేసీఆర్ ప్రాధానం ఇస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. మండల కేంద్రానికి రూ.1.43 కోట్లతో పది పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయడాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు వద్ద సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు రామచంద్రయ్య శర్మ, కేతిరెడ్డి సోమనర్సింహరెడ్డి, యాదగిరిరావు, శ్రీనివాస్, బానోతు వెంకన్న, సంజయ్, సుధాకర్ పాల్గొన్నారు.

కురవి: సీరోలు మండల కేంద్రానికి 10పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీఎం కేసీఆర్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సీరోలులో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్యామల రంగమ్మ, కాలం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ తేజావత్ భోజ్యానాయక్, నాయకులు రామనాథం, రమేష్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



పెద్దవంగర: సీఎం కేసీఆర్, మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



కురవిలో..



నర్సింహులపేటలో..

నర్సింహులపేట: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరుపై సీఎం కేసీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్ర పటాలకు పాలాభిషేం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల, బీఆర్ఎస్ అధ్యక్షుడు దేవేందర్, జగదీశ్వర్, రమేష్, నాగన్న, రామస్వామి పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

● ఎమ్మెల్యే శంకర్‌నాయక్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెహ్రూసెంటర్: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్నాయని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 20మంది లబ్ధిదారులకు రూ.4,71,500 విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 30మంది బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పార్టీలోకి ఆహ్వానించారు.

టికెట్ ఎవరికి వచ్చినా గెలిపించాలి



మాట్లాడుతున్న నెహ్రూనాయక్

మరిపెడ/కురవి: డోర్నకల్ నియోజకవర్గంలో ఎవరికి అసెంబ్లీ టికెట్ వచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పార్టీ డోర్నకల్ నియోజకవర్గ బాధ్యుడు మాలోతు నెహ్రూనాయక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్‌లో ఆయన జన్మదినం సందర్భంగా కార్యకర్తలు తీసుకవచ్చిన కేక్‌ను ఆయన కట్‌చేశారు. అనంతరం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూపాల్‌నాయక్ ఎక్కడి వాడో ఎవరికి తెలియదన్నారు. ఇక్కడికి వచ్చి కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. టికెట్ విషయంలో నాకు రాంచంద్రునాయక్‌లలో ఎవరికి అధిష్టానం టికెట్ ఇచ్చిన పనిచేస్తామని కార్యకర్తలు ఆందోళన చెందవద్దన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి, నాయకులు సత్యనారాయణ, వెంకటరెడ్డి, దశరథ పాల్గొన్నారు.

'దళితబంధు' పారదర్శకంగా అమలుచేయాలి

నెహ్రూసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని, దళితబంధు పథకాన్ని పారదర్శకంగా అమలు చేసి అర్హులందరికీ అందజేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు అన్నారు. పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో కేవీపీఎస్ సమావేశం యనమల కిరణ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా స్కైలాబ్‌బాబు మాట్లాడారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు కేవీపీఎస్ ఆవిర్భావ వారోత్సవాలను గ్రామగ్రామ నిర్వహిస్తూ సంఘం జెండాలను ఎగురవేయాలన్నారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, లచ్చయ్య, చీపిరి యాకయ్య, మందుల యాకుబ్, మచ్చ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్కైలాబ్‌బాబు

సాయుధ పోరాట వారసులే కమ్యూనిస్టులు



కురవి: మాట్లాడుతున్న శ్రీనివాస్

కురవి: వెట్టిచాకిరికి వ్యతిరేకంగా.. దున్నేవాడికే భూమి కోసం సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదని, సాయుధ పోరాట వారసులే కమ్యూనిస్టులని సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ ఎస్‌కె.మల్సూర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో రాజు, కోటయ్య, సుధాకర్, నాగయ్య, వెంకన్న, సయ్యద్ ఖాజా పాల్గొన్నారు.

పోరాటాలతోనే తెలంగాణ విలీనం

మరిపెడ: కమ్యూనిస్టుల రైతాంగ సాయుధ పోరాటాలతోనే నాటి తెలంగాణ విలీనం అయిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధపోరాట 75వ వార్షికోత్సవాల సభ మరిపెడలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు పోగుల శ్రీనివాస్‌గౌడ్, అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు.

కేసముద్రం: తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాముల కబంధహస్తాల్లో ఉన్న లక్షల ఎకరాల భూములను కమ్యూనిస్టుల నాయకత్వంలోనే పేదలకు పంచారని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. నాయకులు బిచ్చానాయక్, ఎల్లయ్య, సూరయ్య, కుమార్, వెంకన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పథకాల పేరులో డబ్బులు వసూలు

● జాటోతు హుస్సేన్‌నాయక్

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో బీసీబంధు, దళితబంధు, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి బీఆర్ఎస్ నాయకులు పేదల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను చేపట్టిన పల్లెపల్లెకు గడపగడపకు పాదయాత్రలో మానుకోట నియోజకవర్గంలో అర్హులైన 1680మంది నిరుపేదలకు ఇళ్లు లేవని, 300మంది దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు పింఛన్ అందడం లేదని, వెయ్యి కుటుంబాలకు రేషన్ కార్డులు లేవని గుర్తించినట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని, విమోచన పోరాటాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చాల డిమాండ్ చేశారు. రెండో విడత గడపగడపకు పాదయాత్ర ఈనెల 19నుంచి నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంమచందర్ రావు, కోశాధికారి శ్యామ్ సుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి రాచకొండ కొమరయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శశిధర్ రెడ్డి, లక్ష్మణరావు, ఉపాధ్యక్షురాలు పద్మ, పార్లమెంట్ కన్వీనర్ సతీష్, నాయకులు పల్లె సందీప్, నవీన్ నాయుడు, రాంబాబునాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హుస్సేన్‌నాయక్

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కురవి: ఈనెల 22న ఇందిరాపార్కు వద్ద జరగబోయే కల్లుగీత కార్మికుల మహాధర్నా వాల్‌పోస్టర్లను సీరోలు మండల కేంద్రంలో సీరోలు సొసైటీ అధ్యక్షుడు గౌని వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రంగన్నగౌడ్, మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల గ్రామంలో ప్రచారపోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ.. ఈనెల 22న హైదరాబాద్ ఇందిరాపార్కు నుంచి సంఘం మహాధర్నా ప్రారంభమవుతుందని, గీత కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోపగాని లక్ష్మినారాయణ, నాగేశ్వర్ రావు, శ్రీను, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి

చిన్నగూడూరు: తెలంగాణ కల్లు గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గునిగంటి మోహన్, గోప డివిజన్ ఉపాధ్యక్షుడు భర్తాపురం కొమిరెల్లి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో చలో హైదరాబాద్ మహాధర్నా పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్, గోప మండల అధ్యక్షులు గాడిపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఘనంగా జాతీయ ఇంజనీర్స్ డే

కురవి: మండలంలోని సూదనపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఘనంగా జాతీయ ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం చిన్నం ప్రదీప్‌కుమార్, ఉపాధ్యాయులు అస్మత్‌పాషా, సంధ్యారాణి, సురేష్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

కురవి: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతకు మెరుగులు దిద్దడం, వారిలోని ప్రతిభను వెలికి తీయవచ్చని సత్యసాయి సేవాసమితి మండల కన్వీనర్ సీహెచ్.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వాహిద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మంత్రి ఎర్రబెల్లి పర్యటన

తొర్రూరు రూరల్: మండలంలోని ఆయా తండాల్లో శనివారం చేపట్టనున్న తండాబాట కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరు అవుతున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు శుక్రవారం తెలిపారు. ఆయా తండల్లోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అన్నివర్గాల గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు సాయుధ పోరాట వార్షికోత్సవ సభ

నెహ్రూసెంటర్: వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం శుక్రవారం అన్నారు. జిల్లా కేంద్రంలోని వీఆర్ఎస్ గార్డెన్స్‌లో రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈసభకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ హాజరవుతారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

దైవభక్తి అలవర్చుకోవాలి

పెద్దవంగర: దైవభక్తి అలవర్చుకోవాలని అవుతాపురం గ్రామ ప్రముఖులు తోటకూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అవుతాపురం గ్రామంలోని శ్రీవినాయక అసోషియేషన్ సభ్యులకు వినాయకుడి విగ్రహానికి రూ.12వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అరవింద్, ఉపాధ్యక్షుడు నవీన్, కోశాధికారి శోభన్, కాంగ్రెస్ అధ్యక్షుడు రవి, లక్ష్మీనారాయణ, స్వామి పాల్గొన్నారు.

పాఠశాల క్రీడలు ప్రారంభం

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ఆవరణంలో 67వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, పాఠశాల శాశ్వత దాతలు వద్దిరాజు దేవేందర్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేందర్, కుమార్, షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బిక్షపతి, చాంద్‌పాషా, హరినాథ్ పాల్గొన్నారు.

కోళ్ల ప్రాణాల మీదకు తెచ్చిన భూతగాదా

మహబూబాబాద్ రూరల్: భూతగాదా కోళ్ల ప్రాణాల మీదకు తెచ్చిన ఘటన మహబూబాబాద్ మండలంలోని గుండాలగడ్డ తండా గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. చనిపోయిన కోళ్లను తన వెంట బెట్టుకుని వచ్చి ఓ మహిళ తన ఆవేదనను తెలిపింది. బాధితురాలు నూనావత్ సక్రి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుండాలగడ్డ తండా గ్రామానికి చెందిన నూనావత్ సక్రి కుటుంబానికి, ఆమె బావ కోడలు సుజాత కుటుంబానికి మధ్య ఘటన భూ తగాదా పంచాయతీ నడుస్తోంది. దీంతో శుక్రవారం సక్రికి చెందిన కోళ్లను, వాటి 35 పిల్లలను సుజాత మందు పెట్టి చంపింది. దీంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, న్యాయం జరిగేలా చూస్తామని రూరల్ ఎస్సై రాంచరణ్ తెలిపాడు.

పోషణ మాసోత్సవం

గూడూరు: మండలంలోని మట్రిమిట్ట శివారు తొటదస్రుతండా అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ చైతన్య, అంగన్‌వాడీ టీచర్లు పార్వతి, సరస్వతి, ఆయా పద్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

గూడూరు: మండలంలోని అప్పరాజ్‌పల్లి, జగన్నాయకులగూడెం, జంగుతండా, ఎర్రకుంటతండా గ్రామాలలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. అప్పరాజ్‌పల్లి గ్రామ అధ్యక్షుడుగా అజ్మీర భరత్, ఉపాధ్యక్షుడు చిన్నబోయిన ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కూడిక మహేందర్, జగన్నాయకులగూడెం అధ్యక్షుడిగా తాటి శ్రీను, ఉపాధ్యక్షుడు వసుందర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి బాలాజీ, జంగుతండా అధ్యక్షుడిగా బానోతు బాలు, ఉపాధ్యక్షుడు సాంబయ్య, ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఎర్రకుంటతండా అధ్యక్షుడిగా బోడ రవీందర్, ఉపాధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి శ్రీనులను ఎన్నుకున్నారు.

మండపాలకు అనుమతి తప్పనిసరి

కురవి: సీరోలు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితిని పురస్కరించుకుని గణనాథులను ప్రతిష్ఠించే మండపాలకు పోలీసులు, విద్యుత్, స్థల యజమానుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీరోలు ఎస్సై రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కుష్టు నివారణకు కృషి

నెహ్రూసెంటర్: కుష్టువ్యాధి నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని వైద్యులు నర్మదా, నితిన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ సబ్ సెంటర్ పరిధిలో గుర్తించి లెప్రసీ అనుమానితులకు శుక్రవారం పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జున్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వెంకన్న, ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: స్థానిక పీహెచ్‌సీలో మెడికల్ అధికారి వనాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుష్టు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మహబూబాబాద్ రూరల్: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం టౌన్ సీఐ వై.సతీష్ తెలిపిన వివరాలు.. రెడ్లవాడకు చెందిన మాలోత్ స్వామి(35), అతని తమ్ముడు మాలోత్ రమేష్ 2వ తేదీన పని నిమిత్తం మహబూబాబాద్ పట్టణానికి వచ్చారు. స్వామి కాలకృత్యాలు తీర్చుకునేందుకు బాత్‌రూంకు వెళ్లి తిరిగి రాలేదు. రమేష్ వెళ్లి చూడగా స్పృహ లేకుండా పడి ఉన్నాడు. వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ స్వామి మృతి చెందాడు. తమ్ముడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పరామర్శ

కేసముద్రం: మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ అమీర్‌పాషా క్వారీలో బండరాళ్లు పడి మృతిచెందిన బాధిత కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన చెన్నబోయిన సతీష్ ఇంట్లో ఇటీవల షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇంట్లో సామగ్రి దగ్ధం కాగా, వారి కుటుంబాన్ని బలరాయం నాయక్ పరామర్శించారు.

'దళితబంధు'లో అర్హులకు మొండిచేయి



నెల్లికుదురు: కేసీఆర్ ప్రభుత్వం నిరుపేద ప్రజల బాగు కోసం ప్రవేశపెట్టి అందిస్తున్న గృహలక్ష్మి, దళితబంధు పథకాలల్లో అర్హులకు మొండి చేయి చూపిస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాసరి ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. పార్టీలో వర్గాలకు అతీతంగా నిరుపేదలకు సంక్షేమపథకాలు మంజూరుస్తేనే ప్రజలు బీఆర్ఎస్ వైపు నిలబడతారని లేకుంటే చేజారి పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెక్ పవర్ మెంబర్ సైదమ్మ కరుణాకర్, వార్డు సభ్యులు యాదగిరి, సుజాత యాకయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మహబూబాబాద్ అర్బన్: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలల సమస్యల పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బలాష్టి రమేష్ అన్నారు. శుక్రవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎర్రయ్యకు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులకు కేటాయించిన హాస్టల్ అదనపు విధుల నుంచి మినహాయించి వారిని బోధనకు పరిమితం చేయాలన్నారు. ఏకీకృత సర్వీసు నిబంధన రూపొందించి ఉపాధ్యాయులు ఉద్యోగుల సంఖ్యలో దమాషాననుసరించి ఉన్నత స్థాయి పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సైదుల్ పాషా, కోమిరె ఉప్పలయ్య, సజ్జనము విద్యాసాగర్, బాలాజీ, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

ఎస్‌జీఎఫ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



షీల్డ్ అందజేస్తున్న హెచ్‌ఎంలు

గార్ల: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గార్లలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అండర్–17 బాలుర విభాగం కబడ్డీలో పెద్దకిష్టాపురం హైస్కూల్ ప్రథమ, నిర్మలా హైస్కూల్ ద్వితీయ బహుమతి గెలుచుకుంది. బాలికల విభాగంలో సీతంపేట హైస్కూల్ ప్రథమ, ఆశ్రమ పాఠశాల ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. అండర్–14 విభాగంలో బాలుర కబడ్డీలో పెద్దకిష్టాపురం హైస్కూల్ ప్రథమ, గార్ల హైస్కూల్ ద్వితీయ బహుమతి గెలుచుకోగా, బాలికల విభాగంలో పెద్దకిష్టాపురం హైస్కూల్ ప్రథమ, సీతంపేట హైస్కూల్ ద్వితీయ బహుమతి గెలుచుకుంది. ఖోఖోలో అండర్–17 బాలుర విభాగంలో సీతంపేట హైస్కూల్ ప్రథమ, పెద్దకిష్టాపురం హైస్కూల్ ద్వితీయ బహుమతి గెలుచుకోగా, బాలికల విభాగంలో కస్తూర్బాగాంధీ పాఠశాల ప్రథమ, పెద్దకిష్టాపురం హైస్కూల్ ద్వితీయ బహుమతి గెలుచుకుంది. అండర్–14 బాలుర విభాగంలో సీతంపేట హైస్కూల్ ప్రథమ, విశ్వశాంతి హైస్కూల్ ద్వితీయ బహుమతి గెలుచుకోగా, బాలికల విభాగంలో ఆశ్రమ పాఠశాల ప్రథమ, కస్తూర్బాగాంధీ పాఠశాల ద్వితీయ బహుమతి గెలుచుకుంది. కార్యక్రమంలో ఎంఈఓ పూల్‌చంద్, సీహెచ్‌సీ రాజ్‌కుమార్ జాదవ్, హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, లోకేష్, ఎం.రామచంద్రు, శివ, పుష్పకుమారి, పీఈటీలు శ్రీను, రామకృష్ణ పాల్గొన్నారు.

ఐదోరోజుకు చేరిన అంగన్‌వాడీల దీక్ష



కేసముద్రం: వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



పెద్దవంగరలో..

సాక్షి నెట్‌వర్క్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన దీక్ష శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. పెద్దవంగరలో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారని అంగన్‌వాడీలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.